## పిల్లలలో ఊబకాయం అదుపు చేయడంపై పోషణ్ పక్వాడ కార్యక్రమం.

మైదుకూరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని వనిపెంట మహాత్మ జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గృహ విజ్ఞాన విభాగం. డాక్టర్ బి.ఎస్ కాంతి శ్రీ మాట్లాడుతూ పిల్లలలో మారిన ఆహారపు అలవాట్లు, క్రీడలలో పాల్గొనకపోవడం, ఒకే చోటు కూర్చొని గాడ్జెట్లను వాడటం వల్ల ఇటీవల కాలంలో ఊబకాయం సమస్య ఎక్కువగా కనబడుతుందని, దీనిని అదుపు చేయడానికి జంక్ ఫుడ్, శీతల పానీయాలు మొదలైనవి ఆహారంలో లేకుండా చూసుకోవాలని, మెడికల్ ఆఫీసర్ పీహెచ్ సి వనిపెంట డాక్టర్ శ్రీకాంత్, మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే వడదెబ్బ తగలకుండా బయటికి వెళ్లినప్పుడు కాటన్ గుడ్డలు తలకు చుట్టుకోవాలని వివరించారు. శాస్త్రవేత్త విస్తరణ విభాగం. డాక్టర్ శ్రీ విద్య రాణి, మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ ను పాఠశాలలో వేసినది మరింత ముందుకు తీసుకెళ్లి పంట పండించాలని తెలిపారు. శాస్త్రవేత్త ఉద్యాన విభాగం. డాక్టర్ ఎన్ ఫిరోజ్ హుస్సేన్ మాట్లాడుతూ ఆహారంలో పండ్లను ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయ సాగుకు అందరూ దోహదపడాలి.

మైదుకూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి ఎస్.వి.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మైదుకూరు మండలం ఏ డి ఏ కృష్ణమూర్తి నేతృత్వంలో ఎం ఏ ఓ, ఏపిఎం అధ్యక్షతన వెలుగు ఆఫీసు నందు కన్వెర్జెన్స్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏ డి ఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ మనము చాలా అంశాలను నేర్చుకొని రైతుల వద్ద, ప్రధాన పాత్ర పోషించాలని,అంతేకాక ప్రకృతివ్యవసాయం, వెలుగు,అనుసంధానానముతో అందరము ఎల్లవేళలా రైతులకు ప్రకృతి వ్యవసాయ సాగుకు దోహదపడాలన్నారు. ఈ సమావేశానికి,ఏ డి పి ఎం,ఎన్ ఎఫ్ ఏ శ్రీనాథ రెడ్డి, ఎం.టి.కృష్ణా రెడ్డి,వి ఏ ఏ లు, యూనిట్ ఇన్చార్జిలు,డి ఎం ఎం,సి సి లు, అనిమేటర్ లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలో పిల్లలు పౌష్టికాహారం అందించాలి

కురబలకోట ఏప్రిల్ 22 ప్రభాతవార్త

గర్భిణీ బాలింతలకు పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని ఎంపీడీవో గంగయ్య మెడికల్ ఆఫీసర్ శ్రీధర్లు అన్నారు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగయ్య మాట్లాడుతూ ప్రతి గర్భవతి మంచి ఆహారపు అలవాట్లు పాటిస్తూ పౌష్టికాహారమైన తీసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో బాల్యవివాహాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదే అన్నారు ఈ కార్యక్రమంలో పండ్లు కూరగాయల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో అంగన్వాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు

## రౌడీ షీటర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్

కురబలకోట ఏప్రిల్ 22 ప్రభాతవార్త



రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ అన్నారు మంగళవారం సాయంత్రం ముదివేడు పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లతో కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎవరు కూడా ఎలాంటి నేరాల్లో పాల్గొన రాదని హెచ్చరించారు. మీ కుటుంబాలను నాశనం చేసుకోకూడదని వారికి సూచించారు.

## విఎల్ఎస్ఐ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

కురబలకోట ఏప్రిల్ 22 ప్రభాతవార్త

అంగళ్ళు సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగము వారు జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం ఎక్లిటిక 2025 ("నిదిలినిదిగి।దితి2024) ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమము కు ముఖ్య అతిథిగా షేక్ మొహమ్మద్, ఫౌండర్ అండ్ సి.ఈ.ఓ, డ్రీమ్ వీ.ఎల్.ఎస్.ఐ (జులిళీ।) లిమిటెడ్, బెంగళూరు పాల్గొన్నారు. ఈవెంట్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్ సౌరవ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

వీరపునాయనపల్లి: ఏప్రిల్ 22,ప్రభాత వార్త:



ప్రభుత్వ ఉద్యోగి కి పదవి విరమణ తప్పనిసరి అని టిఆర్ఎస్ విద్యాసంస్థల అధినేత వెంకట సుబ్బానాయుడు తెలిపారు మంగళవారం వి ఆర్ ఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎంఈఓ జాఫర్ సాధికా సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు జాఫర్ సాదిక్ గారి సేవలో విద్యాశాఖకు ఎంతో తోడ్పడ్డాయని అన్నారు ఈ సన్మాన సభకు హాజరైన వక్తలు మాట్లాడుతూ ఎంఈఓ జాఫర్ సాదిక్చేసినటువంటి సేవలను కొనియాడారు అనంతరం సంగమేశ్వర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సిబ్బంది ఎంఈఓ గారిని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు

## వాతావరణ సంక్షోభంపై దేశాలన్నీ దృష్టి సారించాలి
## అసోసియేట్ డీన్ మాధవ్

పులివెందుల,ఏప్రిల్22, ప్రభాత వార్త:



వాతావరణ సంక్షోభంపై ప్రపంచంలోని దేశాలన్నీ దృష్టి సారించాలి అని ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ కలశాల అసోసియేట్ డీన్ మాధవ్ అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీన ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపు కుంటారు. ఇందులో భాగంగా పులివెందులలోని వ్యవసాయ కళాశాలలో మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం (మదర్ ఎర్త్ డే ) ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ద్వితీయ సంవత్సర విద్యార్థులు సమగ్ర వ్యవసాయ పద్ధతులు, మిద్దె తోటల పెంపకం, సేంద్రీయ వ్యవసాయం, హైడ్రోఫోనిక్స్ లాంటి అధునాతన సాంకేతికతను సూచించే విధంగా వివిధ వర్కింగ్ మోడల్స్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పులివెందుల ఫుడ్ అండ్ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డా.మాధవ పాల్గొని విద్యార్థులకు సలహాలు అందించారు. పులివెందుల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జి. కిశోర్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది కే. లక్ష్మీపతి, పి లక్ష్మిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ భాషాకి మున్సిపల్ కమిషనర్ అభినందనలు

పులివెందుల,ఏప్రిల్ 22,ప్రభాత వార్త:



పులివెందుల పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు రాష్ట్ర నామినేటెడ్ హజ్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైనటువంటి టీడీపీ నేత షేక్. మహబూబ్ బాషాను పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువ, పూలమాలతో సత్కరించి బహుమానం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఆర్.ఐ. మధు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## చిత కంప్యూటర్ శిక్షణ అభినందనీయం

వాల్మీకిపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

అరుణోదయ పబ్లిక్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వేసవిలో ఉచిత కంప్యూటర్ శిక్షణను ఇవ్వడం అభినందనీయమని సీఎస్ఐ సంస్థ అసిస్టెంట్ మిషనరీ వీటీ సజిన్ రాజేష్ అన్నారు. మంగళవారం స్థానిక జెట్టిపాళెం వీధిలో ఏర్పాటు చేసిన ఉచితకంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని ఆయన రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. అనంతరం యువతను ఉద్దేశించి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా వేసవి సెలవుల్లో ప్రతిఏటా అరుణోదయ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను ఇవ్వడాన్ని ఆయన అభినందించారు ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు సంస్థ అధ్యక్షుడు జాకబ్, కోఆర్డినేటర్ ప్రభుకిరణ్, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ..ప్రభుత్వ పాఠశాలలోనే మానసిక ఒత్తిడి లేని విద్య..



సుండుపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఊర మాదిగ పల్లె ప్రాథమిక పాఠశాల, జెసి కురవపల్లె ప్రాథమిక పాఠశాల లో మండల విద్యాశాఖ అధికారి ఎం రవీంద్ర నాయక్ పర్యటించి ప్రభుత్వ పాఠశాల లోనే విద్యార్థుల యొక్క సమగ్రాభివృద్ధిని తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి స్వతంత్రంగా ఆలోచించే కృత్యాధార విధానం, పాఠశాలలోనే విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి వ్యక్తిత్వం, ప్రభుత్వ పాఠశాలలోనే మానసిక ఒత్తిడి లేని విద్య, ప్రభుత్వ పాఠశాలలోనే సంపూర్ణ విద్యా అర్హతలతో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తో విద్యాబోధన , ప్రభుత్వ పాఠశాలలోనే విశాలమైన ఆట స్థలం విశాలమైన తరగతి గదులు, ప్రభుత్వ పాఠశాలలోనే ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, మరియు ప్రభుత్వ పాఠశాలలోనే ఉచిత యూనిఫామ్, ఉచిత భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తారని, కావున పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. భీమ్లా నాయక్, పి గిరి ప్రసాద్, బి నాగముని నాయక్, ఆదినారాయణ పాల్గొనడం జరిగింది. ఊర మాదిగ పల్లె 5 మంది విద్యార్థులు, గుండ్లపల్లె 2 విద్యార్థులు, జేసీ కురువపల్లె 3 విద్యార్థులు అడ్మిషన్ కావడం జరిగింది.

## ప్రకృతి లేనిదే మానవ మునగడలేదు

వాల్మీకిపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

:సమాజంలో ప్రకృతి లేనిదే మానవ మనుగడ లేదని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభుచరణ్ అన్నారు ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో ప్రకృతి సంరక్షణపై ప్రయాణికులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా కరపత్రాలను పంచి ప్రకృతిని సంరక్షించాలని, అలాగే ప్రకృతిని సంరక్షించడం మనందరి బాధ్యత అని తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకు ముందు నిర్వహించిన సదస్సును ఉద్దేశించి ప్రభుచరణ్ మాట్లాడుతూ మనం ప్రకృతిని అనేక రకాలుగా ధ్వంసం చేస్తున్నామన్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం కోసం ఏప్రిల్ 22న ధరిత్రీ దినోత్సవాన్ని జరుపుకొంటున్నామన్నారు నీరు, ఇంధనం, విద్యుత్తు వంటి విలువైన వనరుల వినియోగంలో పొదుపును అలవర్చుకొని తద్వార ధరిత్రీ పరిరక్షణకు ప్రతి ఒకరూ పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు, ప్రయాణికులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ విజయసారథి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం
### ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలు

వాల్మీకిపురం ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పీలేరు నియోజకవర్గ వాల్మీకిపురం మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంత బాలకృష్ణ, ఎం ఆర్ పి ఎస్ పీలేరు నియోజకవర్గ కో ఇన్చార్జి అమరాల వెంకటరమణ, ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ కో ఇన్చార్జి ముల్లంగి రెడ్డప్ప, ఎం ఈ ఎఫ్ నాయకులు సంగీతం రవీశ్వరయ్య ఆధ్వర్యంలో వాల్మీకిపురం మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద విజయ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు ప్రసాద్, ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నాయకులు మంద వెంకటరమణ, మదన మోహన, నామాల నరసింహులు, గంత నారా ప్రతాప్, నగరిమడుగు చందు, నామాల నరసింహులు (చిన్నోడు) తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్..
### ..విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం వెల్లడ..

..సంబేపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త..

విద్యార్థులలో చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పాటు దేశభక్తి, సామాజిక సేవా భావాలను పెంపొందించడానికి బాలభటుల ఉద్యమం( స్కౌట్స్ అండ్ గైడ్స్) తోడ్పడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం ఉదయం రాయచోటి పట్టణం కోఆపరేటివ్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్కౌట్ నూతన యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి లోని ప్రాథమిక పాఠశాలలో మొట్టమొదటిసారిగా కబ్ (బాలురు) మరియు బుల్ బుల్ (బాలికలు) యూనిట్లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు చొరవ చూపిన ఫ్లాక్ లీడర్ ధనలక్ష్మికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, పాఠశాల హెడ్ టీచర్ వీరమ్మ, యూనిట్ లీడర్ మడితాటి ధనలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ వహీదా, ఉపాధ్యాయులు వెంకటయ్య, రాధమ్మ, విమల కుమారి, లీలావతమ్మ, సరితమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీలకు ఎక్కడా అన్యాయం జరగరాదు
## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి..

రాయచోటి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



ఎస్సీ ఎస్టీలకు ఎక్కడా అన్యాయం జరగరాదని జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్లను ఆర్డిఓ ను అడిషనల్ ఎస్పీని డీఎస్పీ లను ఆదేశించారు. చాలా అంశాలు పరిష్కరించబడ్డాయని, పెండింగ్ కేసుల పరిష్కారా నికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రెవెన్యూ మరియు పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, రాజంపేట మరియు మదనపల్లె డివిజన్ల డిఎస్పీలు, డివిఎంసి కమిటీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సంక్షేమ అధికారిగా షేక్ హిదాయతుల్లా..

కడప కార్పొరేషన్ ఏప్రిల్22 ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కడప ఉమ్మడి జిల్లాల మైనారిటీ సంక్షేమ అధికారిగా షేక్ హిదాయతుల్లా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలు, యువత, విద్యార్థులు, వ్యాపారులు వంటి అన్ని మైనారిటీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న మైనారిటీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రతి అర్హులైన వ్యక్తికి చేరేలా పని చేస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం నా ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. మైనారిటీ విద్యార్థులకు విద్యావేతనాలు, ఉపకారవేతనాలు, వృత్తిపరమైన శిక్షణలు, మైనారిటీ మహిళల ఆర్థిక అభివృద్ధి తదితర పథకాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని మైనారిటీ వర్గాలకు సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## భీమాతో ఉపాధి కూలీలకు మరింత భద్రత.

చిట్వేలి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



ఉపాధి కూలీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అతి తక్కువ ఖర్చుతో అత్యధిక రక్షణ పొందవచ్చని మండల ఉపాధి హామీ ఎపిఓ నాగరాజు అన్నారు. మంగళవారం తాను మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ దీనికి అర్హులన్నారు. తమ గ్రామంలోని క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా సంబంధిత అప్లికేషన్ ఫారాన్ని నింపి బీమా చేసుకోవచ్చని తెలిపారు. కేవలం 20 రూపాయలతో ప్రధానమంత్రి సురక్ష యోజన బీమా( పీఎంఎస్బివై) ద్వారా రెండు లక్షల ప్రమాద బీమా పొందవచ్చు అన్నారు. 436 రూపాయలు చెల్లించి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై)ద్వారా రెండు లక్షల సాధారణ మరియు ప్రమాద బీమా పొందవచ్చు అని తెలిపారు. పై రెండు బీమాలు పొందడానికి ప్రత్యేకంగా నగదును చెల్లించే అవసరం ఉండదని, తమ అంగీకారంతో సదరు వ్యక్తుల ఖాతా నుంచి ప్రీమియం మొత్తం చెల్లించబడుతుందన్నారు. ప్రతి ఉపాధి కూలీ తమ గ్రామ క్షేత్రస్థాయి సిబ్బందిని కలిసి ఏప్రిల్ 30వ తేదీ లోపల తమ ఫారాన్ని అందించి,ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఏపీవో నాగరాజు కోరారు.

==========

## నేరాల కట్టడికి కఠిన చర్యలు తప్పవు డిఎస్పీ మహేంద్ర

మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త.



నేరాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం తప్పదని డి.ఎస్.పి మహేంద్ర తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు మదనపల్లె పట్టణంలోని శివాజీ నగర్ ప్రాంతంలో డిఎస్పీ మహేంద్ర కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కార్డెన్ సెర్చ్ లో వన్ టౌన్ సిఐ ఎరిసా వల్లి, టూ టౌన్ సిఐ రామచంద్ర, బి.కొత్తకోట సీఐ జీవన్ బాబు, సబ్ డివిజన్ పరిధిలోని 8 మంది ఎస్ఐలు, 88 మంది పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీలతో దాదాపు రెండు గంటల పాటు శివాజీ నగర్ ప్రాంతంలోని అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎస్ పి మాట్లాడుతూ శివాజీ నగర్ ప్రాంత ప్రజలకు శాంతి భద్రతల విషయంలో అనుసరించవలసిన విధి విధానాల గురించి వివరించారు. అక్రమ నాటు సారా, అక్రమ మద్యం, గంజాయి, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన రికార్డులు కలిగి ఉండాలని, ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించాలనన్నారు. వేసవి సెలవుల దృష్ట్యా ఇళ్లలో విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉంచి ఊరెళ్లవద్దని, వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. మహిళలు ఒంటరిగా వాకింగ్కు వెళ్లకూడదని కూడా తెలిపారు. తమ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తేనే పూర్తిస్థాయిలో నేరాలను అదుపు చేయగలమన్నారు. సరైన రికార్డులు లేని 22 ద్విచక్ర వాహనాలు మరియు రెండు ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## మే 25న పద్మశాలియ విద్యార్థుల ప్రతిభ అవార్డుల సభ



ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త మే నెల 25న పద్మశాలి అభ్యుదయ సంఘం వారి 27వ ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవ సభ నిర్వహిస్తున్నామని పద్మశాలి అభ్యుదయ సంఘం వారు మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు ఈ విషయమై కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిభ గల పద్మశాలీయ విద్యార్థులకు 27వ ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవాన్ని మే 25న స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని వివరించారు. . ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వద్ది నాగరాజు, అవ్వారు శ్రీనివాసులు, వద్ది ఉమానరసింహులు, జల దుర్గం ముని స్వామి, బోగా ఆనంద్, కోటా సంజీవరాయుడు, సోము జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డిగారిపల్లెలో భూ వివాదం

### దౌర్జన్యంగా ప్రవేశించారని భూ యజమానులు ఆందోళన.
### సర్వేయర్ సురేష్ పై ఆగ్రహం చెందిన రైతులు..

మదనపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



మదనపల్లి రూరల్ మండలం, రామిరెడ్డిగారిపల్లెలో రెండు వర్గాల మధ్య భూ వివాదం నెలకొంది. మంగళవారం రామిరెడ్డిగారిపల్లి సమీపంలోని సర్వేనెంబర్ 364లో వున్న 1.46 ఎకరాల వ్యవసాయ భూమిలో భాగ్యలక్ష్మి మండి యజమాని కృష్ణమూర్తి పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో భూమిలోకి ప్రవేశించారు. భూమి చుట్టూ రాళ్లు నాటారు. విషయం తెలుసుకున్న మరో వర్గానికి చెందిన రైతులు తరిగొండ రంగారెడ్డి, తరిగొండ సరస్వతమ్మ, తరిగొండ శ్రీనివాసులు రెడ్డి, తరిగొండ వెంకటరమణారెడ్డి, తరిగొండ నారాయణరెడ్డి తమ భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించారని అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనేక సంవత్సరాలుగా 364 సర్వే నెంబర్ లో 2.92 ఎకరాలకు గాను 1.46 సెంట్ల భూమిలో ఒక్కొక్కరికి 36 సెంట్లు తమ పేరు మీద పాసు పుస్తకాలు, వన్ బి, అడంగల్ ఉన్నట్లు తెలియజేశారు. తమ భూమికి అనుకొనే వాళ్ల భూమి ఉందని, అయితే తమ భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించారని సూచించారు. సర్వేయర్ సురేష్ ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరించి తమ అన్యాయం చేశారని వాపోయారు. నోటీసులు ఇవ్వకుండానే తమ భూమిలో దౌర్జన్యంగా రాళ్లు నాటారని ఆగ్రహించారు. సర్వేయర్ నిజాయితీగా భూములు సర్వే చేసి, ఎవరి పేరు మీద భూములు ఉన్నాయో వారికే చెందే విధంగా చూడాలని విన్నవించారు. అయితే మరో వర్గానికి చెందిన కృష్ణమూర్తి తాము స్వర్గీయ గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి దగ్గర భూములు కొన్నట్లు తెలిపారు. తాము కొనుగోలు చేసిన భూమిలోనే పోలీస్ ప్రొటెక్షన్ తో ప్రవేశించామని తెలిపారు. ఉదయం భూమిలో రాళ్లు నాటుతున్నప్పుడు రైతులు ఎవరూ రాలేదని, సాయంత్రం పక్క భూమి రైతులు తమ భూమిలోకి రాళ్లు నాటారని ఆక్షేపన చెప్పినట్లు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు రికార్డులు పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారురెండువర్గాల రైతులు మదనపల్లి తాలూకా స్టేషన్ కు చేరుకొన్నారు.

## విద్యా వ్యవస్థకు మూల స్తంభాలు ఉపాధ్యాయులే..
## విద్వాన్ గానుగపెంట హనుమంతరావు



చాపాడు. ఏప్రిల్ 22. ప్రభాతవార్త.. విద్యావ్యవస్థకు మూల స్తంభాలు ఉపాధ్యాయులేనని అట్టి ఉపాధ్యాయ లోకంలో లక్ష్మీ వెంకటరమణయ్య, సావిత్రమ్మ దంపతులు ఆదర్శంగా నిలిచారని భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత ప్రముఖ సాహితీవేత్త విద్వాన్ గానుగపెంట హనుమంతరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని లక్ష్మీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మంగళవారం ఏర్పాటు చేసిన సత్కార సభకు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ముందుగా సత్కార ఉపాధ్యాయ దంపతులకు పూలమాలలు శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్వాన్ గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ బోధన అనేది ఒక కళఅని బోధన పరిశోధనఉచ్ఛ్వాస, నిచ్వాసా లుగా 41సంవత్సరాలుగా గడిపిన లక్ష్మీ వెంకటరమణయ్య, సావిత్రమ్మల దంపతులు ధన్యజీవులని కొనియాడారు. అదేవిధంగా వేలమంది విద్యార్థినీ విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంతోపాటు, పచ్చదనం పరిశుభ్రత, అక్షరాస్యత వంటి కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ష రవిశంకర్, వంశీకృష్ణ, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక సమన్వయకర్త ఒంటెరు శ్రీనివాసుల రెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్టు వైస్ చైర్పర్సన్ గురివి రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్

బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి సుబ్బారెడ్డి



ఖాజీపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరుగాంచాడని బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి కొనియాడారు. అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర పార్టీ సూచనల మేరకు కడప జిల్లాలోని ఖాజీపేట మండల పరిధిలో గల బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్స్ నందు కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో "పీపుల్ అవేర్నెస్ అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు , రవిచంద్ర రెడ్డి, బిజెపి కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బారాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మి నారాయణ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, రామకృష్ణ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ తదితరులు కలిసి పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం.



చిట్వేలి,ఏప్రిల్ 22, ప్రభాతవార్త:
స్థానిక చిట్వేలి గ్రామంలోని బ్రాహ్మణ వీధి నందు వెలసి ఉన్న శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నందు మంగళవారం ఉదయం ఆలయ ధర్మకర్త సుబ్బు శర్మ ఆధ్వర్యంలో శ్రీ సీతారామల స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ శేఖర్ శర్మ మరియు వేద పండితులు కళ్యాణం చేపట్టారు. పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణాన్ని తిలకించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన బాలికలకు ప్రోత్సాహం
## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు విద్యార్థినిలను
## అభినందించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



వేంపల్లి : ఏప్రిల్ 22 (ప్రభాత వార్త):వేంపల్లి తలిశెట్టి బాలికాల ప్రభుత్వ పాఠశాల లో ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినిలను మంగళవారం రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అభినందించారు. అనంతరం ఉత్తీర్ణత సాధించిన బాలికలకు నగదు ప్రోత్స హం అందించారు. మీరు సాధించిన విజయం మొదటి అడుగు మాత్రమే నని, నిరంతరం కృషి చేస్తూ మరింత పట్టుదలతో చదివి మరిన్ని విజయాలు సాధించి మీ భవిష్యత్తును బంగారు బాట గా మలుచుకోవాలని విద్యార్థినిలకు సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జీవి రమణ, మాజీ మండల అధ్యక్షుడు మల్లంగి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వి రమేష్, డాక్టర్ సుబ్బారెడ్డి, సింగారెడ్డి జయ శంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పోతిరెడ్డి శివ, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, లక్ష్మణ్, రామ్మోహన్, రాముడు తదితరులు పాల్గొన్నారు. పివిల్. విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ

## పోరాటాల దీప్తి, స్ఫూర్తి,పురందేశ్వరి భా.జ.పా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లి: ఏప్రిల్ 22 (ప్రభాత వార్త):ఘనంగా పురందేశ్వరి జన్మదిన వేడుకలు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలను స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వేంపల్లి లోని రాజీవ్ నగర్ లో గల అమ్మ అనాధ ఆశ్రమం లో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అన్నవితరణ తో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కంతూరి వెంకటేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగల చంద్ర, రవి శంకర్, ప్రసాద్, మహేష్ ,విష్ణు, వెంకటేష్ ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. పివిఎల్. అన్నదానం చేస్తున్న బిజెపి నాయకులు.

## భూ ఆక్రమణలపై అధికారులవి ఆర్భాటపు ప్రచారాలు

బద్వేలు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని కాశినాయన, కలసపాడు, అట్లూరు మండలాలలో జరిగిన భూ అక్రమాలపై రెవెన్యూ అధికారులు కేవలం ఆర్భాటపు ప్రకటనలు చేస్తూ హడావుడి పర్యటనలు చేస్తున్నారు తప్ప నేటి వరకు ఒక్క సెంటు భూమి కూడా స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవని , ఈ భూ అక్రమాలపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు సంగటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్య మరియు నియోజకవర్గ పార్టీ నాయకులు రామరాజు, నారాయణ, జయరామరాజు, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు

## ఇసుక అక్రమ రవాణా ఎఫెక్ట్ - మేడికుర్తి వీఆర్వో సస్పెండ్

కలికిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండలంలోని మేడికుర్తి పంచాయతీ బాహుదానదిలోని ఇసుక అక్రమ రవాణాపై నిర్లక్ష్యం వహించిన వీఆర్వో శ్రీనివాసులుపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ సస్పెండ్ వేటు వేశారు. మేడికుర్తి పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి అదే గ్రామానికి చెందిన వేణుగోపాల్‌లు బాహుదానదిలో ఇసుకను అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నారని వీఆర్వో దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో శ్రీనివాసులును సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

# మూగజీవాల దాహార్తి తీర్చిన తొట్లు

కలికిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న తరుణంలో మూగ జీవాలు దాహార్తి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా నిధులు మంజూరఉ చేస్తూ పశువుల తొట్ల నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే 54 పశువుల తొట్ల నిర్మాణాలకు పనులు మంజూరు చేయగా ఇప్పటికి 47 పూర్తి అయ్యాయి. ఎంపీడీవో భానుమూర్తి, ఏపీవో మంజుల, ఉపాధి హామీ పథకం ఈసీ రెడ్డిబాషా, టెక్నికల్ అసిస్టెంట్లు పద్మావతమ్మ, రవీంద్రలు గ్రామాల్లో పర్యటిస్తూ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు చేపట్టడంతో తొట్ల నిర్మాణ పనులు వేగంగా జరిగాయి. మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నారు. మండలంలో పశువుల దాహార్తి తీరుతోంది.

## అంగన్‌వాడీ వర్కర్‌ను బెదిరించి ఆమె భర్తపై దాడి
### చేసిన వారిని అరెస్టు చేయాలి : సీఐటీయూ డిమాండ్

జమ్మలమడుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: అంగన్‌వాడీ వర్కర్ వారి భర్తపై దాడిని ఖండిస్తూ మంగళవవారం జమ్మలమడుగు అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఐటీయూ కార్యదర్శి దాసరి విజయ్, సీఐటీయూ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్రహాం, ప్రభాకర్, వెంకటయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి చెన్న కృష్ణారెడ్డి సహకారంతో మజ్జిగ వితరణ



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త
వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంగళవారం మధ్యాహ్నం మైదుకూరు రోడ్డు మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 4,00 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కీర్తిశేషులు పెద్దిరెడ్డి మాధవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పెద్దిరెడ్డి చెన్న కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ ఎస్సై సత్యనారాయణ చేతుల మీదుగా మజ్జిగ వితరణ కార్యక్రమానికి ప్రారంభించారు. , అనంతరం ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు కూల్ ఫ్రిజ్ ద్వారా మంచినీరు వితరణ చేయడమే కాకుండా మధ్యాహ్నం సమయంలో మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరమన్నారు. మంగళవారం మజ్జిగ వితరణ చేపట్టిన కృష్ణారెడ్డిని వారు అభినందించి శాలుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అరవ శ్రీనివాసులు రెడ్డి, పెద్దిరెడ్డి చెన్న కృష్ణారెడ్డి, మెట్ట సుబ్బారావు, చాటకుండు కామేశ్వరరావు, సుబ్బారెడ్డి తో పాటు పలువురు

## జమిలి ఎన్నికల ఆలోచన పిచ్చి తుగ్లక్ ఆలోచ డాక్టర్ తులసి రెడ్డి



వేంపల్లి: ఏప్రిల్ 2 (ప్రభాత వార్త):జమిలి ఎన్నికల ఆలోచన ఒక పిచ్చి తుగ్లక్ ఆలోచన అని,ఇది అనవసరం, అసాధ్యం, ఆచరణ సాధ్యం కాదని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశమంతటా ఒకేసారి లోక్ సభకు,అసెంబ్లీకి,స్థానిక సంస్థల కు (జమిలి)ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదన్నారు. పివిఎల్. మాట్లాడుతున్న తులసి రెడ్డి.

## ముందస్తు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

వేంపల్లి: ఏప్రిల్ 22 (ప్రభాత వార్త):



శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం హైస్కూలు 13 వ వార్షికోత్స వం 2542025 న జరగ నుండగా ముందస్తుగా ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి పాఠశాలకు 22042025 న విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసించాలి అని ఉన్నత చదువులు చదివి గవర్నమెంటు ఉద్యోగాలు చెయ్యాలని, ఐఏఎస్,ఐపిఎస్ లాంటి ఉన్నత ఉద్యోగాలు అంది పుచ్చు కోవాలని ఆశీస్సు లు అందించారు. అలాగే ఉపాధ్యాయులు చక్కగా పాఠ్యాంశాలు చక్కగా బోధించాలని దిశానిర్దేశం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ పి.కేశవులు మాట్లాడుతూ భూమిరెడ్డి. రాంగోపాల్ రెడ్డి నిగర్వి, వినయ శీలి,విద్యావంతులు, విధేయతకు మారుపేరు, సౌశీ ల్యానికి మారు పేరు అని ప్రశంసించారు. ఈ సమావేశానికి వృషభలేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ జి.వి.రమణ,డాక్టర్ సుబ్బారెడ్డి ఏమిరెడ్డి, ఎస్.సాయినాథ రెడ్డి, ఎస్.చిన్నా,వై.కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి,శివ, చేంద్రా యుడు, పాఠశాల చైర్మన్. పి.లక్ష్మీకాంతం,డైరెక్టర్ ఫీ.చంద్రబాబు, ఉపాధ్యాయ సమూహం, శ్రేయోభిలాసులు తదితరులు పాల్గొన్నారు. పివిఎల్. వార్షికోత్స వ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి.

## కడప పురుషుల, ప్రత్యేక మహిళా కారాగారం విజిట్

కడప లీగల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త: ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.సి.యామిని సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.బాబాఫకృద్దీన్ కడప పురుషుల కేంద్ర కారాగారం మరియు ప్రత్యేక మహిళా కారాగారం విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు దోషిగా నిర్ధారించినప్పటికీ ఖైదీ ఇంకా భారత సుప్రీం కోర్టులో అప్పీల్ దాఖలు చేయని విషయం, ఖైదీలతో మాట్లాడుతూ శిక్ష నుంచి ఉపశమనం పొందేందుకు అర్హత ఉన్న ఖైదీలను గుర్తించడం, ఖైదీలు ఇంకా అప్పీలు దాఖలు చేయని విషయాలు ఖైదీలు శిక్ష కాలంలో సగం లేక సగానికి పైగా జైల్లో ఉండి బెయిల్ ప్రార్థనను హైకోర్టు తిరస్కరించిన విషయాలు, ఖైదీల ముందస్తు విడుదలను రాష్ట్ర శిక్ష సమీక్ష బోర్డు తిరస్కరించి మరియు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా దాఖలు మొదలైన అంశాలను వివరించడం జరిగింది. ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పురుషుల, మహిళా కేంద్ర కారాగారం సూపరింటెండెంట్లు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది శ్రీమతి ఎం.చంద్రకాంతమ్మ, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సి ల్‌లు ప్రవీణ్‌కుమార్, సౌజన్య, అక్బర్ అలీ, రవితేజ, పారా లీగల్ వాలంటీర్లు, ఖైదీలు పాల్గొన్నారు.

## జిల్లాలో పలువురు ఎస్సైలు బదిలీలు

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు త్రీటౌన్ రూరల్ ఎస్సైలు పి.నాగేంద్ర, పి.వెంకట సురేష్‌లు బదిలీ అయ్యారు. వారి స్థానంలో పి.హనుమంతు, రూరల్ ఎస్సైగా కేసీ రాజు నియమితులయ్యారు. అలాగే వెంకటేష్ బి.కోడూరుకు, యోగేంద్ర కాశిరెడ్డి నాయన మండలం పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

## వాహనాలు తనిఖీ

పెండ్లిమర్రి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: పెండ్లిమర్రి పోలీసు స్టేషన్ పరిధిలోని ఏనుగువారిపల్లి క్రాస్ వద్ద వాహనాలు పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్‌రెడ్డి మరియు సిబ్బంది తనిఖీ చేపట్టారు. రికార్డులు సరిగా లేని వాహనదారులకు చలానా వేసి హెల్మెట్ వాడకం, సీటు బెల్టు వాడకం రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన వాహనదారులకు కల్పించారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలు అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన వినాయక విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో శ్రీశ్రీశ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి నూతన విగ్రహ ప్రతిష్టతో పాటు శిఖర కలశానికి జలాధివాసం మరియు అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం వేద పండితులు శ్రీరామ కవచం శివరామకృష్ణ శర్మ, రాయపెద్ది సుబ్బరామశర్మ, బోయలకుంట్ల సుబ్బనరసయ్య స్వామి, ప్రభాకరయ్యస్వామి, అన్నదానం సుబ్రమణ్యం శర్మ , కృష్ణపాటి లక్ష్మినారాయణ శాస్త్రి ఎస్.చరణ్ శర్మల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట వమోత్స వ కార్యక్రమాన్ని వైభవంగా వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటి సభ్యులు , షాపింగ్ కాంప్లెక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియారిటీ జాబితాలో తప్పులను సరిచేయాలి

గాలివీడు, ఏప్రిల్ 22(ప్రభాతవార్త):
ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలో తప్పులను సరిచేయాలని అపస్ జిల్లా అధ్యక్షులు ఎం.నరసింహులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సీనియారిటీ జాబితాలో తప్పులను సరిచేయాలని, ప్రచురించబడిన అన్ని క్యాటగిరీ/సబ్జెక్టుల సీనియరాఇటీ జాబితాల్లో చాలా మంది ఉపాధ్యాయులు వారికి ర్యాంకు, మార్కులు గుర్తు లేనందు వలనచాలా మంది ఉపాధ్యాయులు రోస్టర్ ర్యాంకునే మెరిట్ ర్యాంకుగా భావించి నమోదు చేయించుకుని మంచి మెరిట్ ర్యాంకు వచ్చిన వారికంటే జాబితాలోని వరుస క్రమంతో ముందు నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత, మండల అధ్యక్షులు రెడ్డయ్యరాజు, ప్రధాన కార్యదర్శి నరేంద్రనాయక్, అపస్ నాయకులు రాజేంద్రప్రసాద్, రెడ్డయ్య, రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ద్వారా ఇండ్లు మంజూరు చేస్తామనిఎంపీడీవో

పెనగళూరు ప్రభాతవార్త



పెనగలూరు మండలం నల్లపరెడ్డిపల్లి పంచాయతీ ముళ్లూరు పల్లి ఎస్టి కాలనీ లో 20.04.2025 తేదీ నభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పరిశీలన చేసి స్టేట్మెంట్ ఇవ్వగా వెంటనే పెనగలూరు మండల ఎంపీడీవో స్పందించి ఈరోజు ఉదయం 11 గంటలకు ముల్లోరుపల్లి ఎస్టీ కాలనీకు వచ్చి పరిశీలన చేసి గ్రామస్తులను అందరినీ అడిగి సమస్యలను తెలుసుకుని వెంటనే మీకు ప్రభుత్వం ద్వారా ఇండ్లు మంజూరు చేస్తామని. ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం తొందరలో చేస్తామని. త్రాగునీటి సమస్య కోసం వీధిలైట్లు. పక్కనే గ్రామానికి బోర్ లో కొంతమంది భూకబ్జాదారులు వాళ్ల సొంత మోటర్ పెట్టుకుని పొలాలు కు నీళ్లు వదులుకుంటూ ఉన్నటువంటి మోటర్ ని తొలగించి ప్రభుత్వం ద్వారా మోటర్ పెట్టి ఎస్టీ కాలనీకి నీటి వసతులు కల్పిస్తామని. కరెంట్ ఆఫీసర్ ఏఈ గారితో మాట్లాడి కరెంట్ సౌకర్యం కలిగిస్తామని హామీ ఇవ్వడం జరిగినదిఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. పెనగలూరు మండల కార్యదర్శి గానిగిపెంట ఆదినారాయణ మాట్లాడుతూఎస్ టి కాలనీకి వసతులు 1 ఈది రోడ్లు. 2 కరెంటు సమస్యలు 3.నీటి వసతుల 4. ప్రభుత్వ భూమి కుటుంబానికి 1 ఎకరా 50 సెంట్లు మంజూరు చేయాలి 5 . ఇల్లు మంజూరు చేయాలి పై కనపరిచిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎస్టీ వాసులను కలుపుకొని ఉద్యమాల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటామని భరత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా అధికారులకు తెలియజేస్తున్నాముఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పెనగలూరు మండల ఎంపీడీవో గారు. ఇంజనీర్ మేడం గారు. పంచాయతీ సెక్రటరీ గారు. మండల సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ మండల కార్యవర్గ సభ్యు లు శంకరయ్య . ఎం వెంకటరమణ ఎస్టీ కాలనీవాసులు పాల్గొనడం జరిగినది

## తెలుగుదేశం మండల కార్యాలయం నందు మజ్జిగ పంపిణీ

పెనగాలూరు ప్రభాతవార్త:
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గం పెనగలూరు మండలం తెలుగుదేశం కార్యాలయం నందు మండల అధ్యక్షుడు ఏంజెల్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం కార్యాలయం నందు చ చల్లని మజ్జిగ పంపిణీ చేశారు ఎండ తీవ్రతను




దృష్టిలో పెట్టుకొని చిన్నారులు మరియు వృద్ధులు మజ్జిగను సేవించి సేద తీరారు మజ్జిగ సరఫరా చేసిన వారు చల్లగా ఉండాలని పెద్దలు కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాటిపోయిన ధనయ్య కమతం జయరాం షేక్ షామీర్ భాష లింగం నరేష్ వంట వెంకటరమణ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మిట్టమీదపల్లె లో విచారిస్తున్న తహసిల్దార్ పీర్ మున్ని సిఎంఓకు
## పిజిఆర్ఎస్ సమస్యలు విచారించిన తాసిల్దార్ పీర్ మున్నీ



రాజంపేట అర్బన్, ఏప్రిల్22 ప్రభాతవార్తముఖ్యమంత్రి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్య పరిష్కార వేదికలో మిట్టమీదపల్లె కు చెందిన ఇద్దరు రెవెన్యూ సమస్యల పై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు జారీ అయ్యాయి. సీఈఓ నుంచి అందిన ఆదేశాల మేరకు రాజంపేట తాసిల్దార్ పీర్ మున్నీ క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి మంగళవారం విచారించారు. సమస్యపై ఆరా తీశారు. ఫిర్యాదుదారులతో మాట్లాడారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. తాసిల్దార్ వెంట రెవిన్ ఇన్స్పెక్టర్ శేషం రాజు, స్థానిక వీఆర్వో సోమశేఖర్ రెడ్డి,సర్వేయర్ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.చలివేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్ జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. తాసిల్దార్ కార్యాలయంకు వచ్చే ప్రజల కోసం మంచినీటిని ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ పీర్ మున్నీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నూనెవారి పల్లి రోడ్డులో కాలిపోతున్న ట్రాన్స్ఫార్మర్
## మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నూనెవారిపల్లి రోడ్డులో కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ రాజంపేట అర్బన్, ఏప్రిల్22 ప్రభాతవార్తరాజంపేట పట్టణం నూనెవారిపల్లి రోడ్డు లో ఓ ట్రాన్స్ఫార్మర్ పెద్ద ఎత్తున శబ్దంతో పేలిపోయి మంటలు లేచాయి. సోమవారం అర్థరాత్రి ఈ సంఘటన జరిగింది. పెద్ద ఎత్తున శబ్దం రావడంతో స్థానికులు ఇళ్ల నుంచి బయటికి వచ్చారు. ట్రాన్స్ఫార్మర్ కాలిపోతుండం చూసి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వాటిని అగ్నిమాపక సిబ్బంది సంఘటన చేరుకొని మంటలను ఆర్పి వేశారు. అప్పటికే ట్రాన్స్ఫార్మర్ పనికిరాకుండా కాలిపోయింది. స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఇంటికి సమీపంలోనే ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ను ఉదయాన్నే ట్రాన్స్కో అధికారులు మార్చివేశారు.

## పుష్పయాగంతో ముగిసిన రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 22, ( ప్రభాతవార్త):



పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామునిచే ప్రతిష్ఠితమైన రామేశ్వరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి కమిటీ సభ్యులు మరియు ఉత్స వ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా 12వ రోజు మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రధాన కలశ పూజ, హోమం, అనంతరం 10 గంటలకు అశ్వవాహనం, త్రిశూల స్నానం నిర్వహించారు. అశ్వవాహనంపై వచ్చిన గంగా రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి గ్రామోత్స వంలో భక్తులు వసంతోత్స వం జరుపుకున్నారు. అనంతరం రాత్రి గంగా రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారికి పుష్ప యాగం చేశారు.

## గర్భవతులకు, పిల్లలకు మంచి పౌష్ఠిక ఆహారం ఇవ్వాలి



దువ్వూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు మంచి పౌష్ఠిక ఆహారం అందించాలని సీడీపీవో సావిత్రమ్మ అన్నారు. పోషణ పక్షోత్స వాల ముగింపు సంధర్భంగా మంగళవారం మండల పరిధిలోని కానగూధూరు గ్రామంలో 1000రోజుల సంరక్షణ అనే అంశం పై గర్భవతులకు, బాలింతలకు సూచన చేశారు. గర్భం దాల్చినప్పటి నుంచి రెండున్నర సంవత్స రముల నుంచి నాణ్యమైన పౌష్ఠిక ఆహారం అందజేయాలని అన్నారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సౌజన్య, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి మండల అభివృద్ధి కి కృషి చేయండి
### జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి



వేంపల్లి : ఏప్రిల్ 22 (ప్రభాత వార్త)వేంపల్లి మండల అభివృద్ధి పైన దృష్టి సారించాలని జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ని సింహాద్రిపురం గ్రామంలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలాపేక్షలపై ఇరువురు చర్చించుకున్నారు . వేంపల్లి మండలంలో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని బీటెక్ రవి ని కోరారు. పట్టణంలో ముఖ్యంగా తాగునీటి సమస్య అధికంగా ఉందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వేంపల్లి లో గత ప్రభుత్వంలో నిలిచి పోయిన పనులను ప్రారంభించాలని కోరారు. అందుకు స్పందించిన బీటెక్ రవి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అనంతరం వేంపల్లి మండలం లోని ప్రస్తుత రాజకీయాలపై ఇరువురు నేతలు చర్చించారు. పివిఎల్. ఇంచార్జ్ బీటెక్ రవితో మాట్లాడుతున్న జయరామిరెడ్డి.

## ప్రతిభకు నిలయం శ్రీ సరస్వతి హై స్కూల్

బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త
బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్ లో ఉన్న సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యందు విద్యార్థులకు రైసింగ్ నాలెడ్జ్ ఎడ్యూటెక్ సొల్యూషన్ వారిచే అబాకస్ పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కాక. సుబ్రమణ్యం యాదవ్ తెలిపారు.ఈ పరీక్షల యందు 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారని వీరిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతుల ప్రకటించిన తరువాత విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగినదన్నారు .అదేవిధంగా 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులకు సువిద్య ఐఐటి , నీట్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారిచే కూడా పరీక్షలు నిర్వహించడం జరిగినది, ఆ పరీక్షల యందు పాల్గొన్న విద్యార్థులలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగినదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గౌరవ సలహాదారులు రామ్మోహన్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు కరీం భాషా ,కిరణ్ కుమార్, మల్లిఖార్జున ,ప్రతాప్ ,రవీంద్ర మార్టీనా, సుజాత, అపర్ణ, సునీత, సుప్రియ మరియు మోనిక మొదలగు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

# ట్రాన్స్ కో ఏఈ విధుల నుంచి తొలగింపు

దువ్వూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ గా పని చేస్తున్న వీరారెడ్డి నీ విధుల నుంచి తాత్కాలికంగా తొలగించినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. మండలంలోని మదిరే పల్లె తదితర గ్రామాలలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు సంబంధించి అవినీతికి పాల్పడినట్లు పలువురు ఫిర్యాదులు చేశారు. రైతుల ఫిర్యాదు మేరకు ట్రాన్స్ కో సిఎండీ సంతోష్ రావు అధికారులతో విచారణ జరిపించారు.అందులో భాగంగా విద్యుత్ కనెక్షన్ లలో కొంత మేరకు అవినీతి జరిగిందనే ఉద్దేశంతో ప్రస్తుతం వీరారెడ్డినీవిధుల నుంచి తొలగించి ఆయన స్థానంలో అక్కడ జూనియర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న నరేంద్రా రెడ్డి కి తాత్కాలికంగా భాద్యతలు అప్పజెప్పారు. ప్రస్తుతం వీరారెడ్డి కి ఎక్కడ నియమించ లేదు.

## ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు చేస్తే కఠిన చర్యలు

పీలేరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త :
పట్టణంలో సోమవారం రాత్రి కొందరు యువత పుట్టినరోజు సందర్భంగా పబ్లిక్ రోడ్లపై విచ్చలవిడిగా, బాధ్యత రాహిత్యంగా మోటార్ సైకిళ్లతో ర్యాలీ చేయడం, నడిరోడ్డుపైనే టపాసులు కాల్చడం చేస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అంతేకాకుండా మెయిన్ రోడ్ లో వెళ్లేటటువంటి వాహనదారులకు పాదచారులకు కూడా ఆటంకం కలిగిస్తూ ఉన్నారు. అందులో భాగంగానే ఈరోజు సైనిక్ నగర్ లో ఉండేటటువంటి కృష్ణ చైతన్య రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా కొద్దిమంది వ్యక్తులతో కలిసి నడిరోడ్డు పై టపాసులు పేల్చి, వాహనాలను రోడ్డుపై ఉంచి ప్రజలందరికీ ఆటంకం కలిగించినందున వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరిగింది. ఇకపై ఎవరైనా నడిరోడ్డుపై ప్రజలను ఆటంకపరుస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టేలాగా ఏవైనా కార్యక్రమాలు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ యుగంధర్ తెలిపారు.

CHANGE OF NAME
i,Niarappagari Eswar Reddy(OLD NAME), s/o Narreddy Narappagari Veera Reddy, R/o. 12/643, Kota street, Proddatur, YSR District, A.P-516360. I changed my name to NARAPPAGARI ESWARAREDDY(New name). Henceforth, I will be known as NARAPPAGARI ESWARA REDDY.